

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,14 అక్టోబర్ 2025

8 పేజీలు


## జిఎస్టీ తగ్గింపుపై

# చివరి వ్యక్తి వరకూ అవగాహన

- హెల్మెట్లు ధరించి జోష్ నింపిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జేసీ





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్‌లో భాగంగా సోమవారం స్థానిక శాంతినగర్ పోలీసు పెట్రోల్ బంకు నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ హెల్మెంట్లు ధరించి స్వయంగా బైక్‌లు నడిపి ప్రజలకు జోష్ నింపారు.ఈ బైక్ ర్యాలీ శాంతినగరు పోలీసు పెట్రోల్ బంకు నుండి పాత బస్టాండు వరకు సాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టీ సంస్కరణలు వల్ల తగ్గినధరలు ప్రతి కుటుంబానికి ఆర్థికలబ్ధి కలుగుతుందన్నారు. వినియోగ వస్తువులు ధరలు గణనీయంగా తగ్గాయని,ప్రజలకు ఈలాభాలు ప్రత్యక్షంగా చేరేలా విస్తృతఅవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామ ని తెలిపారు.సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో వినియోగ దారులకు రూ.5వేలు నుండి రూ15వేలు వరకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాలు కుటుంబాలకు ఆర్థిక లాభం కలుగుతోందని చెప్పారు.ఎవ్వరైనా ఇంకనూ పాత రేట్లకే వస్తువులు అమ్మినచో ప్రశ్నించాలని,టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చెయ్యాలని

- తరువాయి 2లో..

## జోరు వానలో నీట మునిగిన

# ప్రాంతాలను పరిశీలిన కలెక్టర్

- యుద్ధ ప్రాతిపదికన డ్రైయిన్‌లలో చెత్తా, చెదారం,అడ్డంకులను తొలగించాలి
- కొత్తగా వేసిన రోడ్డు పాడవడంపై నాగరాణి ఆగ్రహం





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జోరు వానలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సుమారు 2 గంటల పాటు భీమవరం పట్టణంలోని రజకుల కాలనీ, హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ నగర్, మెంటేవారి తోట, పిపి రోడ్డు ప్రదేశాలలో భారీ వర్షాలకు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలలో తిరిగి,పరిశీలించి మున్సిపల్ అధికారులకు అత్యవసర ఆదేశాలు జారీ చేశారు.భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వతచర్యలకుప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన నీరు చేరిన ప్రాంతాల్లోని డ్రైయిన్‌లలో చెత్తా,చెదారం, అడ్డంకుల ను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా మెరక ప్రాంతాలను చదును చేయాలని ఆదేశించారు. ప్రోక్లైన్లను ఏర్పాటుచేసి నిలిచి ఉన్న వర్షం నీటిని తొలగి పోయేందుకు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు.నీరు తొలగినచోట చెత్త చెదారం, బురద మట్టిని వెంటనే తొలగించ డంతోపాటు, బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు.ఏదైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కాకుండాచూడాల్సిన బాధ్యత మున్సిపల్ ఉద్యోగుల

- తరువాయి 2లో..

## భీమడోలు -ద్వారకాతిరుమల రహదారిలో భారీ గోతులు

- చెరువులను తలపిస్తున్న రోడ్డు
- చిన్నవెంకన్న భక్తుల వెతలు





**భీమడోలు,మేజర్‌న్యూస్:** రహదారిపై భారీ గోతులు కారణంగా భీమడోలు-ద్వారకాతిరుమల రహదారి ప్రాణసంకటంగా మారింది. భీమడోలు రైల్వేగేటు నుంచి ద్వారకాతిరుమలకు వెళ్లే సమయంలో స్థానిక భీమడోలు మార్కెట్, అమెరికన్ హాస్పటల్, దేవిహాస్పటల్, జంక్షన్ కూడలి,పొలసానిపల్లి గ్రామంలో,అదేవిధంగా అంబేద్కర్ గురుకులం ఎదురుగా భారీగోతులు చెరువులను తలపిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి ద్వారకా తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులకు, రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ఈరహదారి ఇబ్బందుల కు గురిచేస్తున్నాయని, మరమ్మత్తులు

- తరువాయి 2లో..

# పసి ప్రాణం నిలిపిన ఎంపీ - సొంత డబ్బులతో వైద్యం

- గుండె జబ్బుతో బాధపడుతున్న పేద దళిత కుటుంబానికి బాసట
- చిన్నారి తల్లిదండ్రులకు ఫోన్‌లో పుట్టా మహేష్ పరామర్శ







**ఏలూరు,మేజర్‌న్యూస్:**మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా తమ 5నెలల చిన్నారి శాన్వి రియాన్షిక ఆరోగ్య సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు పేదదళిత కుటుంబా నికి చెందిన గొర్ల ముత్యాలరావు,వినీత దంపతుల కుమార్తెకు గుండెలో రంధ్రం ఉందని,చిన్నారికి ఆపరేషన్ చేయాలని,అందుకు దాదాపు 4లక్షలు ఖర్చు అవుతుందని, సిఎంఆర్ఎఫ్ నుంచి ఎంపీ ద్వారానే 1.7లక్షలు మంజూరు అయ్యాయని గుర్తుచేసిన బాలిక తల్లిదండ్రులు. మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయించలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు.చలించిన ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. డబ్బుల సమస్య ఉంటే తాను చూసుకుంటానని,ఆ చిన్నారికి వెంటనే వైద్యంచేయాలని కోరటం జరిగింది. కేవలం 5నెలల వయసున్న బాలికకు ఆపరేషన్ విజయవాడలోనే

- తరువాయి 2లో..

## నూతన జేసి ఎం.జె.అభిషేక్ గౌడ భాద్యతలు స్వీకారం

- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్విని కలిసి పూలమొక్క అందించిన జేసి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరుగా యం.జె.అభిషేక్ గౌడసోమవారంపదవీభాద్యతలు చేపట్టారు. అనంతరం జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పౌరసరఫరాలశాఖ మరింత పట్టిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో రైతుసేవా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ప్రతీ రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధరఅందేలా,ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు.

- తరువాయి 2లో..

## రూ.4.లక్షల బాణసంచా సీజ్



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా గోడౌంలో నిల్వ ఉంచిన 4లక్ష రూపాయలు విలువ చేసే దీపావళి మందు గూండు సామాగ్రిని చింతలపూడి ఇంచార్జ్, తాహాసిల్దార్ స్లీవా జోజి ఆదేశాలతో ఆర్ఐ,వీఆర్వో, పోలీసులు ఆధ్వర్యంలో నిలువ ఉంచిన సామాగ్రిని సోమవారం సీజ్‌చేశారు.బానిసంచ నిలువ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

# కూటమి ప్రభుత్వంలో కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం





**– వైసిపి నేతల ఆరోపణ – నిరసన ర్యాలీ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిలి ఆదేశాల మేరకు ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో తయారుచేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్నదని ఆరోపిస్తు కూటమి ప్రభుత్వంనకు వ్యతిరేకంగా ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్(జెపి) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారపు పేట డాక్టర్ వైయస్సార్ రెడ్డి విగ్రహం వద్ద నుండి బయలుదేరి ఎక్సైజ్ సూపరింటెంట్ వారి కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి ,రాష్ట్ర కార్యదర్శి దాసరి రమేష్,జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి,రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి ఘంటా మోహన్ రావు, గేదెల సూర్యప్రకాష్,నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చిలకపాటి డింపుల్ జాబ్, నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జేవియర్ మాస్టర్, రాష్ట్రబీసీ కార్యదర్శి కిలారపు బుజ్జి,జిల్లా బీసీ కార్యదర్శిభోగాది ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యం మేరకు సాధించాలి

**– నూతన జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ లక్ష్యాలను సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం ఖరీఫ్ లో ధాన్యం సేకరణ లక్ష్యాలు, ప్రణాళికలపై అధికారులతో జేసీ సమీక్షించారు.ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతుల నుండి 4లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని, ఈఒక్క రైతుకీ ఎటువంటి సమస్య రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు తరచూ వచ్చేగోనెసంచులు, రవాణా, హమాలీ చార్జీలు,తేమశాతం,తదితరసమస్యలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి,వాటిపై ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని,ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ విలియమ్స్,జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజరు శివరామ మూర్తి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె.హబీబ్ బాషా,డిసిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలు -ద్వారకాతిరుమల రహదారిలో భారీ గోతులు

మొదటిపేజి తరువాయి

చెయ్యాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రహదారి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ధర్మరాజు, ఏపీ ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆర్అండ్‌బీ అధికారులకు ఫోనులో సమస్య వివరించినా మరమ్మత్తులు చేపట్టడం లేదని గ్రామస్థులతో పాటు,కూటమి నాయకులు సైతం ఆవేదన చెందుతున్నారు.

# కల్తీ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ వైసిపి నిరసన

**– పార్లమెంటరీ నియోజకవర్గ బాధ్యులు సునీల్ కుమార్ సారధ్యం**





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కల్తీ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ వైయస్సార్సీపి శ్రేణులు భీమడోలులో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమానికి. ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ బాధ్యులు కారుమూరి సునీల్ కుమార్ నాయకత్వం వహించారు.తొలుత.భీమడోలు జంక్షన్ నుంచి ర్యాలీ గా బయలుదేరిన శ్రేణులు భీమడోలు ఎక్సైజ్ కార్యాలయం కు చేరుకొన్నాయి.. మద్యం పాలసీపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. బెల్ట్ షాపులు అరికట్టాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయం వద్ద భీమడోలు సిఐ.-ఎస్.కళ్యాణికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భీమడోలు జడ్పిటిసి తుమ్మగుంట భవాని రంగా, వైయస్సార్ సిపి నాయకులు మాన్సింగ్, పసుపులేటి సత్యనారాయణ, ఆర్ నాగేశ్వరరావు, ఆళ్తి శ్రీను, ఎం. జాన్సన్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్సీపి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రముఖులుపాల్గొన్నారు.

## వణుదుర్రు సమస్యలు పరిష్కరించండి మహా ప్రభో

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని వణుదుర్రు గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామ ప్రజలు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏలూరులో అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. గ్రామంలో రహదారులు చిద్రం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యుద్ద ప్రాతిపదికన రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పారిశుధ్యం క్షీణించిందని కచ్చా డ్రైయిన్ల కోసం రూ.12 లక్షలు మంజూరు కాగా పూర్తి కాలేదని అర్జీలో పేర్కొన్నారు. ప్రభుత్వ రేషన్ షాపుల్లో మంచి బియ్యం సరఫరా చేయాలని వీటితోపాటు నిత్యావసర సరుకులు ఇవ్వాలని ప్రతి ఒక్కరికి 10 కేజీల బియ్యం సరఫరా చేయాలని సిపిఎం మండల కార్మిక సంఘం కార్యదర్శి చిన్నం మాధవ అర్జీలో పేర్కొన్నారు.

# విచ్చలవిడిగా కల్తీ మద్యం అంటూ నిరసన ర్యాలీ చేపట్టిన వైసిపి నేతలు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** కల్తీ మద్యంకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు నియోజక వర్గ ఇంఛార్జి, గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ ప్రధాన కార్య దర్శి కాకినాడజిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రాజయసరిత మాట్లాడు తూ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ విచ్చల విడిగా పెరిగిపోయిందని, దీనివల్ల అమాయక పేద ప్రజలు ప్రాణాలు పోతున్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ టౌన్ ప్రెసిడెంట్ కోరాడ శ్రీను వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.చేనేతవిభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం జిల్లా ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,సివియర్ నాయకులు ఉండ్రాజవరపు రవి,మోర్త గిరిష్,ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ,చాంద్ బేబి,రాజేశ్వరి, నాగలక్ష్మి, జ్యోతి, లక్ష్మి విమల,జోగి వెంకటేశ్వరరావు,బాబి,రామానుజుల చిన మదు,రామానుజుల పెద్ద మదు, రమేష్,పండు, సతీష్,కొర్రగింజల హనుమంతురావు బండి రమేష్,కెల్లా పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు,

## జిఎస్టీ తగ్గింపుపై చివరి వ్యక్తి వరకూ అవగాహన

మొదటిపేజి తరువాయి

అన్నారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనరు నాగార్జున రావు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఉప రవాణా కమీషనరు షేక్ కరీం, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు,నగరపాలకసంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్,వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో నీట మునిగిన ప్రాంతాలను పరిశీలిన కలెక్టర్

మొదటిపేజి తరువాయి

పైన ఉందని,సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటిని కూడా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు.పిపిరోడ్‌లోని రిలయన్స్ పెట్రోల్ బంకు, గోడౌన్ ల మధ్య ఎన్ హెచ్ రోడ్డుకు ఇరువైపులా నీరు నిలవడంతో కొత్తగా వేసిన రోడ్డు కూడా పాడవడంపై పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్లు వేస్తే సరిపోదని, నీళ్లు నిలిచిపోతే రోడ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. రోజు వందలాదిమంది ఇదే రోడ్లపై వెళ్తూ ఉంటారని, వర్షాల కారణంగా నీరు నిలవడంతో రోడ్డు దెబ్బతింటే ప్రజలు జిల్లాయంత్రాంగాన్ని నిందించడం జరుగు తుందని, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు అలసత్వంగా ఉంటేచర్యలుఉంటాయని హెచ్చరిం చారు.ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథ రావు, ఎంహెచ్ఓ సోమశేఖర్, డిఈలు, ఏఈలు,హౌసింగ్ బోర్డ్‌కాలనీలోని ప్రముఖులు తదితరులు ఉన్నారు.

## పసి ప్రాణం నిలిపిన ఎంపీ - సొంత డబ్బులతో వైద్యం

మొదటిపేజి తరువాయి

సాధ్యం అవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా, చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు.కొద్దిరోజుల కిందట రమేష్ ఆసుపత్రిలో వైద్యులు విజయ వంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్నారి శాన్వి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడారు. చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తాను స్వయంగా పరామర్శిస్తానని చెప్పిన ఎంపీ. మంచి చదువులు చదువుకుని బాలిక భవిష్యత్తులో డాక్టర్‌గా కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఏ సహాయం కావాలన్నాతనను సంప్రదించాలని చెబుతూ, ఎంపీ బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.ఈసందర్భంగాచిన్నారి శాన్వి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంపీ మేలుఈజన్మలో మరిచిపోలే మని కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## నూతన జేసి ఎం.జె.అభిషేక్ గౌడ భాద్యతలు స్వీకారం

మొదటిపేజి తరువాయి

జిల్లాలోవారం రోజులు పాటుజరిగేహేలాపురిఉత్సవాలు విజయ వంతం అయ్యేలాచూడాలని సూచించారు. అంతకుముందు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్‌లు పూలమొక్కలు అందించి, ఘన స్వాగతం పలికారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్ అందజేత



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నరసాపురం మండలం ముత్యాలంపేట గ్రామానికి చెందిన జంపాన శ్రీను అనే వ్యక్తి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 20 వేల రూపాయలు పాలసీ తీసుకోవడం జరిగింది. తీసుకున్న 18 రోజుల్లోనే ఆయన అగ్ని ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించారు. నామిని అయిన జంపనీ శ్రీను భార్య జంపనీ భాగ్యలక్ష్మి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 5 లక్షల 30 వేల రూపాయల బీమా చెక్కును దేవరపల్లి సీతారామయ్య , ఏజీఎం కె. చిరంజీవి, బ్రాంచ్ మేనేజర్ వి. నాగార్జున,అసిస్టెంట్ మేనేజర్ జాన్ ప్రసాద్ అసిస్టెంట్ మేనేజర్ జె. వీరబాబు యు. కిరణ్ బాబు, ఎస్ ఓ మద్దాల ప్రసాద్, డిఓ గంధం వెంకటేశ్వరరావు , గుర్రాల వెంకటేశ్వరరావు కర్రెడ్డి దిలీప్ కుమార్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ స్టాఫ్ ఆ కుటుంబానికి చెక్ అందజేయడం జరిగింది.

# 26న నిమ్మలగూడెంలో కె -9 కాపు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని నిమ్మలగూడెంలో ఈ నెల 26న కె -9 కాపు సంఘం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని నిర్ణయించినట్లు కాపు సంఘం అధ్యక్షులు తొమ్మిదేళ్ల శ్రీనివాస్ తెలిపారు.

సంఘం సర్వ సభ్య సమావేశం వ్యవస్థాపక సభ్యులు గౌతు సతేంద్ర ఆఫీస్ వద్ద జరిగింది. పలు విభాగాల ప్రతి నిధులు హాజరై సంఘ పురోగతి గురించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కె - 9లో చేరి తమ సేవలు కాపు సామాజిక వర్గానికి అందించాలని సత్సంకల్పం ఉన్నవారు సాధారణ సభ్యత్వం రూ.500,ఫ్యామిలీ సభ్యత్వం రూ. 900, లైఫ్ మెంబరు రూ.25 వేలు చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి సభ్యుడు మరో నలుగురిని చేర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,సంఘం కార్యకలాపాలు మరింత విస్తృతం చేయాలని తీర్మానం చేశారు. ప్రతి నెల సమీప ఏదో ఒక మండలం లోని గ్రామాన్ని ఎంపిక చేసుకొని అక్కడ మొక్కలు పంపిణీ చేసే విధంగా కార్యదర్శి శీలం కృష్ణంరాజు ప్రతిపాదన తేగా, సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో కె-9 గౌరవ అధ్యక్షులు,ప్రముఖ ఆడిటర్ దాకారపు కృష్ణ,సభ్యులురాఘవరాజు ఆదివిష్ణు,పారేపల్లి నరేష్,ట్రెజరర్ పి.మోహన్,సెక్రటరీ శీలం కృష్ణంరాజు,వివిధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ దుట్టా శివ శంకర్, ఉద్దండం ఏసుబాబు,గణిత ఆనంద ప్రసాద్,ఆకుల ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓగా కృష్ణ మూర్తి బాధ్యతలు స్వీకారం



పెనుమంట్ర ,మేజర్ న్యూస్ : పెనుమంట్ర మండలం నూతన ఎంపీడీఓ (ఎఫ్ఏ.సి)గా స్థానిక పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఎన్.వి.ఎల్.జె.కృష్ణ మూర్తి సోమవారం ఇక్కడ విధుల్లో చేరారు.ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఓ ఎం.ఎస్. ప్రభాకర రావు అనారోగ్యం కారణంగా దీర్ఘ కాలం సెలవు పెట్టడం వల్ల ప్రభుత్వం కొత్త అధికారిని నియమించింది. కొత్త అధికారికి స్థానిక ఈఓపిఆర్డి వల్లభు రాంబాబు,కార్యాలయం సిబ్బంది కే. ఎస్. ఎన్.. శ్రీనివాస్, చింతపల్లి ఉదయ్ కిరణ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ కార్యదర్శి ఉత్తర్వుల ప్రకారం ఇంటర్మీడియోట్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ఈ నెల 22 వరకు ఏ విధమైన అపరాధ రుసుము చెల్లించ కుండా ఫీజు కట్టవచ్చునని జంగారెడ్డిగూడెం ఎస్.డి.ఎస్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపరాధ రుసుము రూ.1000లతో ఈనెల 30 వరకు చెల్లించవచ్చునని తెలిపారు.ఈ అవకాశాన్ని ఇంటర్ చదివే ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్,రెగ్యులర్,ప్రైవేట్,జనరల్,ఒకేషనల్ విద్యార్థులకు వర్తిస్తుందని వెంకటేశ్వర రావు తెలిపారు.

## జ్యూట్ మిల్ వంతెన సమీపంలో రైలు ఢీ కొని వ్యక్తి మృతి



ఏలూరు,మేజర్ న్యూస్: రైలు పట్టాలపై నడుస్తున్న వ్యక్తిని రైలు ఢీకొనడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు.ఈ ఘటన సోమవారం స్థానిక జ్యూట్ మిల్ వంతెన సమీపంలో జరిగింది. ఘటన స్థలానికి వెళ్లిన రైల్వే పోలీసులు మృతుడు అంగవైకల్యం కలిగి ఉన్నట్లు గుర్తించారు.టీ షర్టు ప్యాంటు ధరించి ఉన్నాడు. రైల్వే హెచ్సి శ్రీనివాసు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా వైసిపి నాయకులు చౌదరి పుట్టినరోజు వేడుకలు



జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉభయ గోదావరి జిల్లాల బూత్ కమిటీ కో-ఆర్డినేటర్ బివిఆర్ చౌదరి పుట్టినరోజు వేడుకల్లో మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బివిఆర్ చౌదరితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల, జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు. బివిఆర్కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల,పట్టణ అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్,కర్పూరం గవరయ్య గుప్తా,ఎంపిపి కొదమ జ్యోతి,మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శులు గురజాల పార్థసారథి, కుక్కల ధర్మరాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించారు. హాస్పటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయలేని పక్షంలో విధులు బహిష్కరించడంతో పాటు యూనియన్ నిర్ణయించే ఆందోళన కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల రాజు మణి,మేరీ,రాయ దుర్గారావు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## శివపురం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



విజయవాడ /జంగారెడి గూడెం ,మేజర్ న్యూస్: ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ను సోమవారం విజయవాడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, శివపురం గ్రామ స్థులు గుత్తా వెంకటేశ్వరరావు కలిసి వినతి పత్రం సమర్పిం చారు. శివపురం గ్రామంలో ఎస్సీ,బీసీ, నిరుపేదలకు భూమిని సేకరించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించ వలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే రోషన్ కుమార్ సానుకూలంగా స్పందించారు.

## లక్కవరంకి చెందిన 12 మంది డిఎస్సీ ఉపాధ్యాయులు బాధ్యతల స్వీకారం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన 12 మంది డిఎస్సి ఉపాధ్యాయులు సోమవారం ఒకే రోజున విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. వారు మొదటి సంతకం చేసి వారు పడిన కష్టాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు పండితులుగా ఉపాధ్యాయుడని కావటం చాలా సంతోషంగా ఉందని డి.ఎస్.సి ఉపాధ్యాయులు గోళ్ళ బాల గంగాధర్ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆయన ద్వారక తిరుమల మండలం మారంపల్లి జడ్పీ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన వారు వారికి కేటాయించిన పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు.

# చింతలపూడికి నగర వనంను మంజూరు చేయించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో మరో మైలురాయి నగర వనం మంజూరు చేయించారు. ఎప్పుడు వినూత్నంగా ఆలోచించే ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఈ ప్రాంతంలో ఉన్న వనరులను వినియోగించుకునే విధంగా ప్రజలకు ఆటవిడుపు, వినోదం అందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించే దిశగా సహజ అడవుల సంరక్షణలో భాగంగా సోమవారం నగరవనంను మంజూరు చేయించారు. 50 హెక్టార్లు విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ నగరవనం ప్రాజెక్టుకు ప్రభుత్వం నుండి రూ.2కోట్లు మేర నిధులు మంజూరు అయ్యాయి.చింతలపూడి ప్రాంతంలో ప్రజలకు ఆటవిడుపు,వినోదంగా ఉండబోయే ఈ నగరవనం ఏర్పాటుకు సంబంధించి సోమవారం సచివాలయంలో అటవీశాఖకు చెందిన ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ పి.వి.చలపతిరావు,ప్రభుత్వ సలహాదారులు పి.మల్లికార్జున రావులను కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాకుండా అటవీ శాఖ ద్వారా జరుగుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరుపై చర్చించారు.అడవుల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై వారి ఇరువురుతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ చర్చించారు.

# వరద బాధిత ప్రజలకు మందులు, దుప్పట్లు, నిత్యావసరాలు







**- బిషప్ జయరావు,ఎస్ఎస్‌సి డైరెక్టర్ రెవ.ఫాదర్ ఇమ్మానుయేల్ సహకారం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ గ్రామాలు వరదకు మునిగిపోవడంతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలకు సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సందర్శించి ఈ విషయాన్ని ఏలూరు ఆర్‌సిఎం బిషప్ మోస్ట్ రెవ.డాక్టర్ పొలిమేర జయరావు సూచనలు, సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్, మేత్రాసన చాన్సిలర్ జ్యుడీషియల్ వికార్ రెవ.ఫాదర్ టిఇమ్మానుయేల్ సలహా మేరకు సాంఘిక సేవా సంస్థ సిబ్బంది. ముక్తేశ్వరం,ముమ్మిడివరం, కొమరగిరి, గ్రామాల్లో దాదాపుగా 1600 మందికి పైగా ఉచిత మందులు, దుప్పట్లు,బియ్యం ,నిత్యావసర వంట సరుకులు అందజేశారు. స్థానిక ముక్తేశ్వరం విచారణ గురువులు డి.నతానియేల, కొమరగిరి విచారణ గురువులు క్రీస్తు రాజు,ముమ్మిడివరం విచారణ గురువులు మరియన్న అలెక్స్ మాట్లాడుతూ ఆపద సమయంలో మాకు సహాయాన్ని అందించిన బిషప్ పొలిమేర జయరావు,సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ రెవ.ఫాదర్ టి.ఇమ్మానుయేల్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సెయింట్ విన్సెంట్ డిపాల్ సొసైటీ సిసి ప్రెసిడెంట్,వారి బృందం టి.బాలస్వామి, పెద్దిరాజు తమ వంతు సహాయంగానిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవాసంస్థ సిబ్బంది డాక్టర్ ఎన్.కృపానందం, ఎస్.కాసు పాల్గొన్నారు.

# పారిజాతగిరి హుండీ లెక్కింపు

**- రూ.12,88,615 ఆదాయం**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ లెక్కింపులో 90 రోజులకు గాను రూ.12,88,615 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు. ఈ లెక్కింపు ఏలూరు దేవాలయ, ధర్మాదాయ తనిఖీ దారుడు ఇన్స్పెక్టర్ బాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికమిటీసభ్యులు అబ్బిన దత్తాత్రేయ,గొట్టుముక్కల భాస్కర రాజు, వాసలి సాయి నాగేష్,ఏలూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వారు, కామయ్య పాలెం సేవాసంఘం వారు, అర్చకులు,సిబ్బంది,ఇండియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

# గౌతమీ కళాశాలలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన



**నరసాపురం, మేజర్ న్యూస్ :** యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలోబ్రెస్ట్ కాన్సర్ ఎవేర్ నెస్ డే సందర్భంగా స్థానిక గౌతమి కళాశాలలో ఎమ్ పి హెచ్ డబ్లు విద్యార్థినులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు ,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు,యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ డైరక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ బ్రెస్ట్ కేన్సర్ చర్మకాన్సర్ తర్వాత రెండోస్థానంలో ఉందని, 10 లో 8 మంది మహిళలకు, 1000 మందిలో ఒక్కరికి మగవారికి వస్తుందని తెలిపారు. దీనికి కారణాలు జన్యు సంబంధమైనవి, లేటుగా పిల్లల్ని కనడం, మద్యపానం, పొగత్రాగడం, పోషకాహారంలో తేడాలు, ఊబకాయం, తదితరకారణాల మూలంగా ఈ వ్యాధి రావొచ్చని అన్నారు.

బ్రెస్ కేన్సర్ అవగాహనా కరపత్రాలను రాజ్యలక్ష్మి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత, కోశాధికారి సలాది మణికర్ణిక, సభ్యురాలు సుంకర రాజకుమారి, గౌతమి కళాశాల సూపరింటెండ్ గఫర్, ప్రిన్సిపల్ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గించకపోతే చర్యలు : ఆర్డీవో దాసి రాజు



నర్సాపురం, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల సంక్షేమం కోసం జీఎస్టీ ని తగ్గించిందని, దాని ఫలితాలు వినియోగదారులకు అందేలా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ దాసిరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెడికల్ షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత రేట్ల ప్రకారం మందులను అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగ్గిన జీఎస్టీ రేట్లను అందరూ అమలు జరపాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా 2.0 జీఎస్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏం అంజయ్య, ఎంపీడీవో వీరభద్రరావు, పంచాయతీల విస్తరణ అధికారి నాగేంద్ర కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు

# దీపావళి దుకాణాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : సిఐ రవికుమార్



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** దీపావళి దుకాణాల తీసుకోవలసిన జాగ్రత్తలు పై నియమాలు నియమాలు గురించి విక్రయదారులతో కైకలూరు రూరల్ సర్కిల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్. లైసెన్స్ దుకాణానికి తప్పనిసరిగా ఉండాలన్నారు. పాఠశాలలు,ఆసుపత్రులు,పెట్రోల్ బంకులు మొదలైన వాటినుండి కనీసం 50మీటర్ల దూరంలో ఉండాలన్నారు. తాత్కాలికషెడ్లు మాత్రమే అనుమతించబడతా యన్నారు. రెండు దుకాణాల మధ్య కనీస దూరం 3మీటర్లు ఉండాలి. హైటెన్షన్ లైన్లు లేదా గ్యాస్ గోడౌన్ల సమీపంలో ఉండకూడదని తెలిపారు. నిర్మాణం ఏర్పాట్లు షెడ్ టిన్ షీట్లు లేదా జిఐ షీట్లతో నిర్మించాలి. చెక్క, బట్ట, ప్లాస్టిక్ వాడకూడదు. షెడ్డులో గాలి ఆడే విధంగా ఒక వైపు తెరిచి ఉంచుకోవాలన్నారు. ఇసుక బకెట్లు ,నీటి బకెట్లు (కనీసం 2 చొప్పున) ప్రవేశద్వారం వద్ద ఉంచుకొని ఎలక్ట్రిక్ వైరింగ్ సురక్షితంగా ఉంచుకోవాలని సిఐ రవికుమార్ పేర్కొన్నారు.

## 1 నుండి ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర రాజకీయ తరగతులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** నవంబరు 1,2,3,4 తేదీలలో ఏలూరులో జరిగే ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు ,రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతూ ఐ.ఎఫ్.టి.యు. ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మార్కెట్ యార్డ్ వి.వి.నగర్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి యు వెంకటేశ్వర రావు, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఐ.ఎఫ్.టి.యు. కార్యకర్తలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు ఈ క్లాసులు నిర్వహిస్తున్నదని వివరించారు. దేశంలో మోడీ–షాల ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గం పైన దాడి తీవ్రతరం చేసిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు పి.డి.ఎస్.యు.జిల్లా అధ్యక్షులు కె.నాని,ఐ.ఎఫ్.టి.యు.నగర నాయకులు పల్లి గంగరాజు, ఎన్ .నెహ్రూ బాబు, అన్నవరం, నాగేశ్వరరావు, విజయ్, రామారావు, రమణ,శ్రీను, అప్పారావు,వెంకటేశ్వరరావు, దుర్గారావు, పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు : కమిషనర్ అంజయ్య




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘం పరిధిలో ప్రజారోగ్య విభాగముశాఖ అధికారుల ఉత్తర్వులుఅనుసరించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో 655 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణఅపరేషన్లు చేయుటకు యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా,న్యూఢిల్లీ, నందు రికగ్నైజ్డ్ అయి ఉన్న సొసైటీ ఫర్ నేచర్అండ్ యానిమల్ అండ్ ప్రొటెక్షన్, కాకినాడ వారికీ క్లస్టర్ మున్సిపాలిటీ అయిన పాలకొల్లు పురపాలక సంఘము నందు కుటుంబనియంత్రణ అపరేషన్లు, యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయుట నిర్వహణ, సంరక్షణ,వాటి పోషణ చేయుటకు గాను వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.. సోమవారం నాటికి 20 వీధి కుక్కలకుకుటుంబనియంత్రణ అపరేషన్లు,యాంటీ రాబిస్ వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు.ఈ 20 కుక్కలను నరసాపురం పురపాలకసంఘము నందు ఏ ప్రదేశము నందు పట్టి యున్నారో అదే ప్రదేశము నందు విడిచి పెట్టినట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీన పట్టిన 10 కుక్కలు పాలకొల్లు పురపాలక సంఘము నందు గల స్నాప్ ఏజెన్సీ పరిశీలనలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.

# ప్రతి పిజిఆర్ఎస్ అర్జీకి పారదర్శకత,నాణ్యతతో పరిష్కారం



**– అందిన అర్జీలు 224 – జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర రావు, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి,జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ,సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.

– వచ్చిన అర్జీలలో కొన్ని – దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన తోట పోతురాజు నా పంట భూమికి రీ సర్వే చేయించి, ఆన్లైన్ చేయించాలని అర్జీ ఇచ్చారు, చింతలపూడి మండలం పొనుకుమాడు గ్రామానికి చెందిన చిట్టూరి రవీంద్రబాబు మా గ్రామంలో దేవుడి మాన్యం భూమిని కబ్జా చెయ్యాలని కొందరు నకిలీపత్రాలు సృష్టించి ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు, ముసునూరు మండలం గోపవరంకు చెందిన కె.వెంకటేశ్వరమ్మ నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలుతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఏ బ్యాంకులో ఏటువంటి ఋణాలు లేవు కాని జాతీయ బ్యాంకులో మూడు రకాలు ఋణాలు ఉన్నాయని బ్యాంకు నుండి కబురు చేశారు. విచారణ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన వీరంకి సురేష్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో నాపేరుకు బదులు వేరేవారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది, విచారణ చేసి నాకు పరిహారం ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సోలార్ వ్యాపార సంస్థ ప్రారంభించిన నాయకర్, రామరాజు



**మొగల్తూరు,మేజర్ న్యూస్** : మొగల్తూరులో శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్ ఏర్పాటు చేయబడిన సోలార్ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రామ్ నూతన వ్యాపారాన్ని ప్రభుత్వ విప్ నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేయాలని అప్పుడే వ్యాపారం మరింత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ,బీజేపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రితో 'దేశం' నేత నాయుడు భేటీ



**అమరావతి / నరసాపురం ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని సోమవారం అమరావతిలోని ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుత్యం అందించి కొద్దిసేపు నరసాపురం నియోజకవర్గం లోని సమస్యలు, ఇతర విషయాలపై చర్చించారు.

# నకిలీ మద్యం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట





**– భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆందోళన**

**– స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం**

**కైకలూరు,మేజర్ న్యూస్** : నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమల మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి కార్యాచరణ చేపట్టింది. జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్‌లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు నాయకులతో కలిసి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కైకలూరులోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు.అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కి మెమరండం అందించారు. డిఎన్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన నకిలీ మద్యం తయారీ, సరఫరా యదేచ్చగా సాగుతున్న ఈ దందా మూలాలు రాష్ట్రంలో కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి.

నకిలీ మద్యం గుట్టును పూర్తిగా తేల్చేందుకే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు, బెల్ట్ షాపులలో ఎక్సైస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలి,దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు,ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ,మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ (రాము) రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి కూసంపూడి కనకదుర్గారాణి(బుజ్జమ్మ) సింగంశెట్టి రాంబాబు(రాము) జయ మంగళ కాసులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీద కుర్చీ - జంగారెడ్డిగూడెం - ఏలూరు రోడ్డు దుస్థితికి నిదర్శనం



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** రోడ్డు మధ్యలో ఉన్న ఈ కుర్చీ ఏ రాజకీయ పార్టీకి పదవులకు సంబంధించిన కుర్చీ కాదు. ముందు గొయ్యి ఉంది తప్పుకొని వెళ్లకపోతే గోతిలో పడతావని హెచ్చరిక కోసం ఆ గ్రామస్తులలో కొందరు పెట్టారు. వర్షం నీటితో నిండి ఉండడంతో ఆ గోతిలో పడి పలువురు గాయ పడ్డారు. అందుకు హెచ్చరిక కోసం ఈ కుర్చీని పెట్టారు. ఇది జంగారెడ్డిగూడెం నుంచి ఏలూరు రోడ్డులో దేవులపల్లి వద్ద ఏర్పడిన దుస్థితికి ఒక నిదర్శనం. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖాధికారులు ఈ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న గోతుల్లో ప్రయాణికులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పార్థసారధి చిత్రపటానికి పాలాభిషేకం

**– కృష్ణారావుపాలెం – చనుబండ మీదుగా ఎయిమ్స్‌కు బస్సు ఏర్పాటు**



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం ,చనుబండ మీదుగా మంగళగిరి ఎయిమ్స్‌కు బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. అందువల్ల ఆయన చిత్రపటానికి పిఎసిఎస్ అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు,టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి నక్కా రాము పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,మహిళలు,టిడిపి కార్యకర్తలు 'జయహెూ సారధి' అనే నినాదాలతో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేనలో చేరికలు : హాజరైన విప్ నాయకర్



**కృత్తివెన్ను, నరసాపురం, మేజర్ న్యూస్** : కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలంలోని మాట్లం గ్రామంలో సోమవారం పలువు రు జనసేన పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి,కృష్ణ జిల్లా డీసీఎం యస్ చైర్మన్ బండి రామకృష్ణ,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ తిరుమలశెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ఆకర్షితులైన స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా జనసేన పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అత్యంత అవసరమని, జనసేన పార్టీ బలపరచడంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చింతమనేని



పెదవేగి,మేజర్‌న్యూస్ : గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యం కోసం రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, వాటిలో భాగంగానే ఇటీవల రూ.3.35 కోట్ల రూపాయలు నిధులతో ఏలూరు రూరల్ మండలంలోని కోటేశ్వర దుర్గాపురం నుంచి పైడి చింతపాడు గ్రామం వరకు వయా గుడివాకలంక, ప్రత్తికొల్ల లంక మీదుగా 3.8కిలోమీటర్ల మేర రహదారు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగిందని,అదే విధంగా పెదవేగి మండలంలోని రామసింగవరం నుంచి తాళ్ల గోకవరం గ్రామ కంఠం వరకు రూ.కోటి 15లక్షల రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం,గ్రామ కంఠం వద్ద నుంచి ఏలూరు జంగారెడ్డిగూడెం రహదారికి రూ.40లక్షల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణం చేయటంతో పాటు స్థానిక గుండెరు వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని త్వరలోనే వీటి నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఉదయం పెదవేగి మండలంలోని రామసింగవరం తాళ్ల గోకవరం గ్రామాల వద్ద ఉన్న రహదారులను , గుండెరు వాగుపై ఉన్న బ్రిడ్జిని చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. రహదారుల నిర్మాణాలు త్వరితగతిని పూర్తిచేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ సూచించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేవెంట స్థానికనాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమరాజు చెరువులో 'పల్లె పల్లెకు మన పితాని'



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలం సోమరాజు చెరువులో సోమవారం 'పల్లె పల్లెకు మన పితాని' కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి,ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయన 'ప్రజల అభివృద్ధి కోసం నిరంతరంకృషిచేయడం నా ధ్యేయం .ప్రతి గ్రామంలో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం.పల్లెల అభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధి" అని తెలిపారు. కార్యక్రమంలో కూటమి సభ్యులు, సర్పంచ్ దంపన బోయిన రూపవతి ,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, మహిళాసంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్థానికులు పితాని గారిని ఘనంగా స్వాగతిస్తూ పూలమాలలతో సత్కరించారు.

## విధుల్లో చేరిన 12 మంది నూతన టీచర్లు : ఎంఈవో హేబేలు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మెగా డీస్సీ రిక్రూట్మెంట్లో భాగంగా ఆగిరిపల్లి మండలానికి 12మంది నూతన టీచర్స్ విధుల్లో సోమవారం జాయిన్ అయ్యారని మండల విద్యా శాఖాధికారి-1 శిలారపు హేబేలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో1 మాట్లాడుతూ కొత్తవీరిలో ఎస్జిటి -1 స్కూల్ అసిస్టెంట్ మాథ్స్ -4, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ -1, స్కూల్ అసిస్టెంట్ బయాలజీ -2, స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ -1, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ -1, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ -1, క్లస్టర్ ఎస్జిటి -1లు ఉన్నారు. వీరిని మండల విద్యాశాఖాధికారి-1, హేబేలు కొత్త టీచర్స్‌కి నియామక పత్రాలు అందచేసి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటుబడి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఉద్బోధించారు. మండల విద్యాశాఖాధికారి-2 కొవ్వలి ఆనంద్‌కుమార్ నూతన టీచర్లని అభినందించి మండలానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో నూతన టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు స్వీకరించిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



మంగళగిరి/నరసాపురం, మేజర్ న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజల నుండి ఫిర్యాదులను రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరా బత్తులరాజశేఖర్లు పాల్గొన్నారు.వీటిలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో భూములు కబ్జాలు, పెన్షన్లు తొలగింపు సమస్యలను వారి దృష్టికి రాగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## స్వర్ణాంధ్రలో ఇంజనీరింగ్ స్కిల్స్ పై అవగాహన సదస్సు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని సీతారాంపురంలోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ స్కిల్స్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనే అంశం పైజేఎన్టీయూ కాకినాడ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ కెవిఎస్‌జి మురళీకృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం జరిగినఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రధాన ఉద్దేశాన్ని తెలుపుతూ విద్యార్థులకు ఇంజనీరింగ్ వలన కలిగే ఉపయోగాలను భవిష్యత్తులో ఇంజనీరింగ్ నుంచి పొందే అవకాశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ,కోశాధికారి కేవెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ గోపీచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విస్సామాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిని యాజమాన్యం తరపున సత్కరించారు.

## క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం



పెనుగొండ, మేజర్ న్యూస్: పెనుగొండ మండల స్థాయి క్రీడా పోటీలలో భాష్యం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 35 మంది విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో విశేష ప్రతిభతో రాణించి,రాబోయే డివిజనల్ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ ఎన్.వి. అప్పారావు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేసి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. భాష్యం పాఠశాల క్రీడా విభాగం శిక్షకులు విద్యార్థుల శిక్షణలో చూపిన కృషికి ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.ఈ విజయంతో పెనుగొండ ప్రాంతంలో భాష్యం పాఠశాల మరోసారి తన క్రీడా ప్రతిభను చాటుకుంది.

## విద్యుత్ షాక్‌తో మరణించిన వంశీ కుటుంబ సభ్యులకు టిడిపి నేతల పరామర్శ



కామవరపుకోట/ జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: ఇటీవల విద్యుత్ ఘాతకానికి గురై ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి ఆదివారం తుది శ్వాస విడిచిన కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామ పంచాయతీ కి చెందిన స్వర్గీయ బోణాల వంశీ కుటుంబ సభ్యులను సోమవారం చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందనివారికి తెలిపారు. మురళి వెంట టిడిపి నాయకులు కిలారు సత్య నారాయణ, తూతా లక్ష్మణరావు,సర్పంచ్ గూడపాటి కేశవరావు,ఘంటా సత్యంబాబు, జుజ్జురి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో వైద్య శిబిరం





ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :హెచ్ఐవి మానవరక్తంలోనే ఉంటుందని ఎమ్ ఎల్ హెచ్ పిజి స్నేహ అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి అంటువ్యాధి కాదని ఇది నాలుగు మార్గాల ద్వారా సంక్రమిస్తుందని వివరించారు. లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు,సిరంజిలు , సురక్షితం కానీ రక్తమార్పిడి వల్ల,తల్లిదండ్రుల ద్వారాపుట్టబోయేపిల్లలకు సంక్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బడుగు రాజేష్, ఏఎన్ఎం జి.చంద్రిక, పంచాయతీ కార్యదర్శి వైశ్యాంసుందర్,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది,క్లస్టర్ ఇన్చార్జులు సిహెచ్ నాగలక్ష్మి,కె చంద్రావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుక్కునూరు మండలానికి 66 మంది కొత్త ఉపాధ్యాయులు



కుక్కునూర్,మేజర్ న్యూస్ : ఏజెన్సీ మండలమైన కుక్కునూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు సుమారు 70 మంది ఉపాధ్యాయులు లేక జూన్ నుండి ఇప్పటివరకు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారు అటు తల్లిదండ్రులు ఇటు స్థానిక రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు మా మండలానికి ఉపాధ్యాయులు కావాలని ఎన్నోసార్లు ధర్నాలు చేయటం,జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వారందరి కృషి వల్ల మండలంలోని 70 మంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా అందులో సోమవారం సుమారు 66 మంది కొత్త ఉపాధ్యాయులు జాయినింగ్ అవటం జరిగిందని,మరో నలుగురు ఈ2రోజుల్లో జాయిన్ అవ్వటం జరుగుతుందని యంఇఓ కృష్ణ ప్రసాద్ తెలియ జేశారు. ఇంత కాలానికి కొత్త ఉపాధ్యాయులు మండలానికి రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ,స్థానికులు, రాజకీయ నాయకులు,ఆనందం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టర్ మెప్పు కోసమే మరమ్మతులు చేయించడం లేదా?



- రహదారి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్ హెచ్ అధికారులు

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : అధికారిగా బాధ్యతలు పొందిన నాడు ప్రజల సంక్షేమం తమ లక్ష్యమని అంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యతలను మరిచి ప్రజల రక్షణను గాలికి వదిలేస్తున్నారు. అధికారులలో బాధ్యత లేకపోవడంతో ప్రజలకు రక్షణ లేకుండా పోతుంది. అధికారి సక్రమంగా విధులు నిర్వర్తిస్తే ప్రజల రక్షణకే భరోసా ఉంటుంది అనే విషయాన్ని జాతీయ రహదారి అధికారులు తమ బాధ్యతలను విధులను మర్చిపోయి ఉంటారు అని స్థానికులు వాహన చోధకులు చర్చించుకుంటున్నారు. కాంట్రాక్టర్ మెప్పు కోసం కాంట్రాక్టర్ చేత పనులు చేయించాల్సిన అధికారులు తమ విధులు బాధ్యతలను వదిలేసారని, బాధ్యతలు గుర్తించ లేనప్పుడు అధికారిగా ఉండి ఉపయోగం ఏమిటి! బాధ్యత లేని అధికారి పదవి వదిలేస్తే మరొకరు బాధ్యత తీసుకుంటారు అని పలువురు హితవు పలుకుతున్నారు. తల్లాడ - దేవరపల్లి జాతీయ రహదారిలో ఉన్న తాటాకులగూడెం, జీలుగుమిల్లి గ్రామాలలో జాతీయ రహదారి పరిస్థితి చూస్తే జాతీయ రహదారుల అధికారుల పనితీరు అర్థం అవుతుంది. గత ఏడాది చిన్న చిన్న గోతులను మరమ్మతులు చేసేందుకు మీటర్ల పొడవునా రోడ్డు తవ్వి నాసిరకం మెటీరియల్ తో మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. అది కాస్త నెల రోజులు గడవకముందే ధ్వంసం అయిపోయి ఉన్న గోతుల కంటే మళ్లీ అదనంగా కొత్త గోతులు ఏర్పడీ అవి చెరువులు గా మారాయి. రెండవసారి మరమ్మతులు చేపట్టిన అధికారులు వర్షం పడే సమయం చూసి మరమ్మతులు చేయించారు. వర్షం పడుతున్న సమయాన్ని చూసి మరమ్మత్తులు చేపిస్తుండడంతో స్థానికులే ఆశ్చర్యపోయారు. వారం రోజులు గడవక ముందే మళ్లీ అవి చెరువులుగా మారిపోయాయి అప్పటి నుంచి నేటి వరకు ఆ జాతీయ రహదారి పైన ప్రయాణం చేసే ప్రయాణికులకు స్థానికంగా ఉన్న ప్రజలకు వ్యాపారస్తుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. అసలు ఆ రోడ్డు కాంట్రాక్టర్‌తో మరమ్మత్తు పనులు చేయాల్సిన అధికారులు ఎందుకు చేయించలేక పోతున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారి అధికారులు తక్షణమే రహదారి మరమత్తు పనులను చేపట్టకపోతే తమకున్న హక్కులతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ధరలు తగ్గడంతో పెరగనున్న ప్రజల కొనుగోలు శక్తి



**భీమడోలు ,మేజర్ న్యూస్** : జిఎస్టి 2.0 పథకం అమరులోనికి వచ్చిన నేపథ్యంలో ధరలు తగ్గినందున ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, ఇదే క్రమంలో ప్రజలు స్వదేశీ వస్తువుల కొనుగోళ్లను ప్రోత్సహించాలని పలువురు వక్తలు కోరారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తనూజ పర్యవేక్షణలో పంచాయతీ కార్యాలయం వేదికగా జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి,తహసిల్దార్ రమాదేవి,మార్కెట్ కమిటీ చైర్మన్ శేషగిరి పాల్గొన్నారు. జీఎస్టీ ధరలు తగ్గిన స్వదేశీ,విదేశీ ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. వివిధ శాఖల అధికారులు జిఎస్టి తగ్గటం వల్ల తమ శాఖల ద్వారా అమలవుతున్నప్పుడు పథకాలు నిర్మాణ వ్యయాలు తగ్గిన వైనం,కలిగే అదనపు ప్రయోజనాల గురించి వివరించారు. సదరు పనులు వేగవంతమవుతాయన్న అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ క్రమంలో తమ వంతు సహాయ సహకారాలను మరింతగా అందజేసేందుకు హామీ ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి ద్విచక్ర మోటార్ వాహనం అవసరమైన నేపథ్యంలో వాటి ధరలు తగ్గటంతో వ్యక్తిగతంగా వ్యాపార పరంగా వారికి కలిగే ప్రయోజనాలను. వివరించారు. అధికారులు ,ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, గ్రామపంచాయతీ కార్యదర్శి జీఎస్టీ పై తయారైన కరపత్రం ఆవిష్కరించి, పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు కరణం పెద్దిరాజు, నీటి సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, యుగంధర్ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ఫలాలు ప్రజలకు మరింత చేరువ కావాలి





- పండుగ వాతావరణంలో హేలాపురి ఉత్సవాలు
- గ్రాండ్ షాపింగ్ ఫెస్టివల్
- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

**ఏలూరు,మేజర్ న్యూస్** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగినప్పుడే సదరు కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గిరిజన భవన్ లో సోమవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన హేలాపురి ఉత్సవాలు గ్రాండ్ షాపింగ్ ఫెస్టివల్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలన్నారు. హేలాపురి ఉత్సవాలు షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ముందుగా సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, సోమవారం వచ్చిన భారీ వర్షాల కారణంగా తాత్కాలికంగా గిరిజన భవన్ లో నిర్వహిస్తున్నామని, వాతావరణంలో మార్పు వచ్చిన తరవాత తిరిగి సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గత మూడు వారాలుగా జిల్లాలో అన్ని శాఖలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం 8వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల కొనుగోలు శక్తిని మరింత పెంచేలా జీఎస్టీ రేట్లను తగ్గించిందన్నారు.జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై జిల్లా ప్రజలలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, ఏలూరు నగరపాలక కమీషనర్ ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ జి.నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.హేలాపురి ఉత్సవాలు గ్రాండ్ షాపింగ్ ఫెస్టివల్ లో 500 రూపాయలు ఆపైన కొనుగోలు చేసిన ప్రతీ ఒక్కరి పేరును లక్కీ డ్రా లో పరిగణనలోనికి తీసుకుని ముగ్గురుని ఎంపిక చేసి బహుమతులు అందించడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు.

## దేశభక్తి జాతీయత లక్ష్యసాధనకు కృషి : ఆర్ఎస్ఎస్ ప్రముఖుల పిలుపు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : దేశంలో సామాజిక సమరసత పర్యావరణ పరిరక్షణ స్వదేశీ వస్తువుల జాగరణ దేశ భక్తి జాతీ యత లక్ష్యాల సాధనకు ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తున్నదని సమరసత సేవా ఫౌండేషన్( ఎస్ ఎస్ ఎఫ్ ) జిల్లా కన్వీనర్ తిప్పబోట్ల రామకృష్ణ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవ సభ మండలంలోని ములగలంపల్లి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయము నందు ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో భరతమాతకి పూలమా లలు అలంకరించి పూజ చేశారు. ఆర్ఎస్ఎస్ అంటే నవభారత నిర్మాణానికి పునాది. విదేశీ శక్తులకు లొంగకుండా స్వధర్మాన్ని స్వాభిమానంతో అవలంబిస్తూ అంతర్గత శత్రువులను ఎదుర్కొంటూ దేశ గౌరవ ప్రతిష్టలకు రక్షణగా నిలబడుతున్న ఏకైక సంస్థ అని ఆర్ఎస్ఎస్ జిల్లా సంపర్క్ ప్రముఖ్ డి.మృత్యుంజయ శర్మఅన్నారు. జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ గడ్డ మణుగు సత్యనారాయణ (దత్తుడు) అధ్యక్షత వహిస్తూ ఆదర్శవంతమైన వ్యక్తులను నిస్వార్థమైన సేవకులను మంచి పరిపాలన దక్షులను గత మందు సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ దేశానికి అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎస్ఎస్ సంపర్క ప్రముఖ్ డి. మృత్యుంజయ శర్మ, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వీరంకి బాలు, గడ్డం రామకృష్ణ, బండారు అనిల్, శానం లక్ష్మీ, రాగం సత్యనారాయణ, ఊడా శ్రీను, నల్లాపు సోమరాజు, మంచినీళ్ల శ్రీనివాసు, బి విశ్వనాథ్, యేసు, చిన్ని సురేష్, కృష్ణ మోహన్, తెల్లం వెంకటేశ్వరరావు, ఉకా సూర్యచంద్రరావు, రేపాక గోపాలం, కిరణ్, వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరిక



**భీమడోలు,మేజర్ న్యూస్** : భీమడోలు మండలానికి డీఎస్సీ 2025 ద్వారా కేటాయింపు జరిగిన నూతన ఉపాధ్యాయులు సోమవారం విధులలో చేరారని మండల విద్యాధికారి నెంబర్ 1 శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు వీరు మల్లవరం, పూళ్ళ-2, కొండ్రెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో బాధ్యతలను స్వీకరించారన్నారు.ఫార్మేట్ అసెస్మెంట్-2 పరీక్షలు ప్రారంభం. మండల పరిధిలో ఫార్మేట్ అసెస్మెంట్ 2(నిర్మాణాత్మక మూల్యాంకనం) పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయని, మం డల విద్యాధికారి -2-ఎం. భాస్కర్ కుమార్ తెలిపారు. పరీక్షలు కొనసాగుతున్న తీరునుపరిశీలించేందుకు గుండుగొలను-2 పాంశాలను సందర్శించారు..ఈ సందర్భంగా విద్యార్థులు అసెస్మెంట్ పరీక్షల్లో జవాబులను పుస్తకాల్లో రాస్తున్న నేపథ్యంలో విద్యార్థులు తమ చేతిరాతను మెరుగుపరుచు కోవాలని, వాక్యాలు, పదాలను నిర్ణీత ఖాళీలతో రాయటం ద్వారా చేతిరాత బాగుంటుందని సూచించారు. మధ్యా హ్నం భోజనం పథకం తీరును పరిశీలించారు. వడ్డనలో పాల్గొన్నారు. విద్యాబోధన మరింత బాగుండేందుకు ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు.

## చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయాలి



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** : చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర దేవాంగ సేవా సంఘం పొలిటికల్ విభాగం కన్వీనర్ అల్లాడ సూర్య భాస్కర్ రావు అన్నారు. సోమవారం మార్టేరు లో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం పథకాన్ని జీవో నెంబర్ 44 ను ఈ ఏడాది మార్చి లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ఈ పథకం ఇప్పటి వరకు అమలు కాలేదని, ఈ నెల కూడా చేనేత కార్మికులకు కరెంటు మీటర్ల ద్వారా రీడింగ్ తీసి, డబ్బులు చెల్లించమని కరెంటు బిల్లులు ఇచ్చారన్నారు. చేనేత కార్మికులు మండల స్థాయిలో ఉన్న కరెంటు అధికారులను కలిసి కరెంటు బిల్లులు ఇచ్చిన విషయం చెప్పగా, దీనిపై పై అధికారుల నుంచి ఎలాంటి సమాచారం అందలేదని అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,

# పిజిఆర్ఎస్ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి





**– అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి**

**భీమవరంమేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం లో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 95 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పిజిఆర్ఎస్‌లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు.

– అందిన ఫిర్యాదులలో కొన్ని –భీమవరం మండలం పెదగరుకు చెందిన పాలపర్తి జాన్ కెనడి అర్జీని సమర్పిస్తూ, తమ గ్రామంలో ఇళ్ల సరిహద్దులకు చేర్చి చేపలు, రొయ్యలు చెరువులు తవ్వుతున్నారని వారికి ఏ విధమైన అనుమతులు లేవన్నారు. దీనివల్ల మా ఇళ్లకు తీవ్ర నష్టం జరుగుతుందని,ప్రశ్నిస్తే భౌతిక దాడులు, కేసులు పెడుతున్నారని కావున చేపలు, రొయ్యలు చెరువులు సాగు చేయకుండా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన కోడె రాంపండు అర్జీని సమర్పిస్తూ, తనకు 1.30 సెంట్ల భూమి ఉందని రీసర్వేలో 1.14 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, 16 సెంట్లు భూమి పక్క భూమిలో కలిసిందని తిరిగి సర్వే చేసి తగ్గిన 16 సెంట్లు భూమి ఇప్పించాలని కోరారు.పెనుగొండ గ్రామానికి చెందిన దేవ గుప్తావు లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తన భర్త 2023లో చనిపోయారని తనకు ఎటువంటి ఆదాయము లేదని, జీవనం కష్టంగా ఉందని, దయచేసి వితంతుపించను మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం కోమట్ల పాలెం గ్రామానికి చెందిన పిట్టా సుబ్బారావు తన ఇంటి స్థలాన్ని పక్కన ఉన్నవారు ఆక్రమించుకున్నారని సర్వే చేసి హద్దులు గుర్తించి తన స్థలాన్ని తనకు ఇప్పించాలని అర్జీని సమర్పించారు.ఇరగవరం మండలం అర్జునుడు పాలెంనకు చెందిన తిరువోలు కుమారి తాను ఫైలేరియా వ్యాధి వలన నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నానని, జీవనాధారం లేదని దయచేసి పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన పుట్టూరి రాధా వినతి పత్రం సమర్పిస్తూ, తనకు 2001 సంవత్సరంలో ఇంటి పట్టా ఇచ్చారని, చుట్టుపక్కల వారు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని దయచేసి నా స్థలానికి హద్దులు చూపించి, తనకు అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా పీజీ ఆర్ఎస్ హాలు వెలుపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అర్జీదారుల సమస్యల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీటిసి చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదు

**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :** నకిలీ మద్యం సూత్రధారి ముఖ్యమంత్రి చంద్రబాబే అంటూ పెనుమంత్ర జడ్పీటిసి గౌరీ సుభాషిని, వైసీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదని, పెనుమంత్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు.

భూపతి రాజు రాధాదేవి ఇక్కడ అన్నారు. నకిలీ మద్యం విషయంలో టిడిపి నేత జయ చంద్రారెడ్డి పాత్ర ఉందని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయ చంద్రారెడ్డిని వెంటనే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

# జిల్లాలో ఎస్సి సర్పంచుల పట్ల వివక్షత

### కార్యదర్శులు,అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీలలో అధికారులు,కార్యదర్శులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఎస్ సి సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ వెట్రి సెల్వికి పలువురు ఎస్సీ సర్పంచ్‌లు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో గ్రామ పంచాయితీలలో కార్యదర్శులు సరిగ్గా ప్రోటోకాల్ పాటించుట లేదని,పంచాయితీ సర్పంచులకు తెలియకుండానే ప్రైవేటు వ్యక్తులు గ్రామపంచాయతీలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇది 1994 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధం అన్నారు. భారత రాజ్యాంగానికి అధికారులు పంచాయతీ రాజ్‌కి సంబంధించిన ఆర్టికల్స్ కి తూట్లు పొడుస్తున్నారన్నారు.

దెందులూరు నియోజకవర్గంలో పోతు నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బోదుల స్వరూప్‌కు తెలియకుండా, అధికారులు చెప్పకుండా ఒక దాత ఇచ్చిన డబ్బులతో ఆ గ్రామంలో ఆరోగ్య కేంద్రం భవనంను ఈ నెల 6వ తేదీన ప్రారంభించారన్నారు. ఆ భవనం ప్రారంభ శిలాఫలకంపై సర్పంచ్ పేరు కూడా వేయకుండా ప్రారంభించడం అంటే రాజ్యాంగ విరుద్ధమైన క్రియగా భావిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానంలో ఇలాంటి క్రియలు చేస్తున్నారంటే సర్పంచ్‌ని అవమానపరుస్తూ వివక్ష చూపటం గానే భావిస్తున్నామన్నారు. ఇది కాకుండా ఎస్సీ సర్పంచ్ లున్న గ్రామపంచా యతీలలో అధికారులు చట్ట వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, ఇది



మంచి సంస్కృతి కాదన్నారు.

ప్రోటోకాల్ విషయంలో కలెక్టర్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ కార్యదర్శులు పాటించటం లేదంటే సిసిఏ రూల్స్ ని అతిక్రమించినట్లేనని, ప్రోటోకాల్ పాటించని గ్రామ పంచాయతీ కార్యదర్శి నుండి మండల జిల్లా స్థాయి అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోతునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బొద్దుల స్వరూప్ మాట్లాడుతూ నాకు తెలియకుండా అధికారులు ఈ విధంగా ప్రవర్తించటం నన్ను అవమానించటమే అని పేర్కొన్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలని వారు కలెక్టర్‌ని కోరారు.

## జలదిగ్బంధంలో పాలకొల్లు బస్టాండ్





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** భారీ వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో పాలకొల్లు బస్టాండు జలదిగ్బంధంలో చిక్కుకుంది. పట్టణంలో జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు బస్టాండు పూర్తిగా మునిగిపోవడంతో కళాశాలకు వెళ్లే విద్యార్థిని ,విద్యార్థులు ,ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో చిన్నపాటి వర్షానికి సైతం బస్టాండ్ మునిగిపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారు, దీనిపై తక్షణం మున్సిపల్ అధికారులు స్పందించి ప్రయాణికుల సౌకర్యార్థం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు, గతంలో ఇదేవిధంగా ఉండేది డ్రైనేజీ ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేశారు.అయితే యధారాజా తథా ప్రజా అన్నట్టు షాపులు ముందున్న డ్రైనేజీలు మూసి వేయడంతో పరిస్థితి తిరిగి పునరావృతం అయింది.

### రూ.16 లక్షలు సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యం పాలైన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అందజేశారు. బర్రింకలపాడు క్యాంప్ కార్యాల యంలో సీఎం సహాయనిధి కింద రూ.16,10,000 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఇప్పటికే వందలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతోందని సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎవ్వరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం అమలు అవుతోంద న్నారు. ప్రతి లబ్ధిదారుడి ఆనందం తకు ప్రేరణగా మారుతోందని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు : గుండె వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్




**కొయ్యలగూడెం ,రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరు లక్ష్మణ్‌కు ఇంటర్నేషనల్ కార్డియాలజీ విభాగంలో సింగపూర్ లో ఈ నెల 10, 11, వ తేదీలలో జరిగిన పి సి ఆర్ 2025 అంతర్జాతీయ స్నాతకోత్సవ సదస్సులో చేసిన సేవలను గుర్తించి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ సెట్ , మైఖేల్ కాంగ్ ఇన్ లీ చేతుల మీదుగా ఫెలోషిప్‌తో గౌరవించి , అంతర్జాతీయ పురస్కారాన్ని అందజే సారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో సంక్లిష్టమైన కేసులను వివరించడం జరిగిందని,అంతర్జాతీయ సదస్సులో మన భారతదేశం నుంచి అతి కొంత మంది వైద్యులలో తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు.పల్స్ హాస్పిటల్‌లో చేసిన కేసులకు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ గుర్తింపు, పురస్కారాలు,అంకితభావంతో సేవ చేయడానికి తనకు దోహద పడతాయని లక్ష్మణ్ పేర్కొన్నారు.